# వారఫలితాలు

1959 ఆగస్టు 2వ తేదీ ఆదివారంనుంచి ఆగస్టు 8వ తేదీ శనివారంవరకు

**గ్రహస్థితి:** వృషభంలో గురువు; మిథునంలో శుక్రుడు; కర్కాటకంలో రవి, కుజ, బుధ, కేతువులు; కన్యలో శని, మకరంలో రాహువు; చంద్రుడు మేష, వృషభ మిథున కర్కాటికాలలో.

• • •

బంగారం ధర 6, 7 తేదీలలో కొద్దిగా పెరిగేటట్లు కనబడుతుంది; కాని, తొందరగానే తగ్గిపోతుంది.

వేడుకలవగనప్పు, నూనె ధరలు 6, 7, 8 తేదీలలో పెరిగే అవకాశ మున్నది.

• • •

**మేషం:** [అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పా.]

గత వారంకన్నా ఈ వారం మరికొంత జయప్రదంగా వుంటుంది వ్యవహార విషయాలలో అప్పుడు సహాయం చేయగల అవకాశాలు యేర్పడుతవి. కొద్ది అసంతృప్తిమీదట తప్పకుండా అనుకూలం కాగలవనే ధైర్యం వస్తుంది. దేహ ఆరోగ్యం తక్కువ. చిన్న జబ్బులేవేటట్టు కనబడుతున్నవి; కొంచెం జాగ్రత్తగా వుండడం మంచిది. భారం మర్యాగాంగో శుభ. సంతోషకార్య ప్రయత్నాలలో దూరప్రయాణం చేసి, పని అనుకూలం చేసుకొనగలుగుతారు. బంధువర్గంలోని ఒకరితో పేచీలు రేగుతవి రజ్జు ఇబ్బంది తెలియుదు నగలు, వాహనాలు మొదలైనవి వృద్ధి చేసుకొనగలుగుతారు 3, 4, 5 తేదీలలో పుణ్యకార్యాలు, పెద్ద ఖర్చులు; శుభ, అనుకూల వార్తలు

**వృషభం:** [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా]

ఈ వారం ప్రతి పని కొంత ఆలస్యపు ఇబ్బందితో నడుస్తుంది డబ్బు విషయంలో ప్రమాదం ఏర్పడుతుంది. ఆనవసరానికి అందుబాటు కాదు. ఎవరితోనైనా ఏ విషయమైనా మాటాడితే, కారణం లేకపోయినా వివాదాలు ఏర్పడుతవి. ఉపన్యాసం పెద్ద మేడలు ఆశించి చేసిన పెద్ద పనులలో కొన్ని చిక్కులు ఏర్పడుతవి. అయితే, ఈ చిక్కులు ఎప్పుడికాలం విరిచి వుండవు స్థిరాస్తి లావాదేవీలలో చిక్కులు, వస్త్రాలు రాగల అవకాశాలున్నవి పిల్లల శుభకార్య ప్రయత్నాలు కొంచెం అనుకూలపు దోరణికి తిరుగుతవి. చేసే వృత్తిలో కొద్ది అభివృద్ధి లక్షణాలు కనబడుతవి 7, 8 తేదీలలో దేహపీడ; వృత్రాత్రివ్యుట. ఉపయోగానికి రాని ఖర్చులు

**మిథునం:** [మృగశిర, 3, 4, పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా]

ఈ వారం కూడా ఆరోగ్యం విషయమై జాగ్రత్త కలిగివుండడం అవసరం అయితే, గత వారంకన్నా చాలా బాగుంటుంది అన్ని విషయాలలోను చాలావరకు మనళ్ళంతి ఏర్పడుతుంది వృత్తి వుద్యోగాలలో యిబ్బందులు వచ్చే మంచి మార్పు స్థిరంగా నిలిచి, ముందు ముందు పెద్ద అభివృద్ధికి దారితీస్తుంది ఈ వారం చివరి రోజులలో రెండు మూడు దూర ప్రయాణాలు నెరవేరుతవి వ్యవహారాలలో అనుకూలత కనబడుతుంది అప్పుడప్పుడు డబ్బు చిక్కులను ఎదుర్కొనవలసివచ్చినా, దాని మూలంగా ఏ పని కుంగిపోదు 6, 7 తేదీలలో వాతప్రకోప బాధలు; ప్రయాణాలు, దొంగల బాధ

**కర్కాటకం:** [పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష]

వ్యవహార రంగంలో చాలా ప్రోత్సాహకరంగావుంటుంది. డబ్బురాబడికూడా ఈవారం తృప్తికరంగా చేసుకుంటుంది కాని ఈవారంచుట్టు గుఱ్ఱులు ఎక్కువగా వచ్చివడుతవి కొందరు వయస్సైన మాటలతో వంచనచేస్తారు పిల్లల ఆరోగ్యం సరిగా వుండదు. మనళ్ళంతి విచ్చేదేవతోపానవంటి వనులమీద మనస్సు కుదురుబాటుకు రాదు స్థిరాస్తివల్లను, మిత్రులు మొదలైన కార్యాలవల్లను ఈ వారం నష్టాలు, ఇబ్బందులు ఏర్పడుతవి పాత ప్రకోపంవల్ల కీళ్ళలోను, కడుపు ప్రదేశంలోను నొప్పులు, వాపు కనబడుతవి. వృత్తి, వుద్యోగాలలో రానున్నట్లు కనబడిన మార్పు రావడానికి ఆలస్యం జరుగుతుంది 3, 4, 5 తేదీలలో శుభవార్త; డబ్బు రాబడి; పుణ్యప్రయాణాలు.

**సింహం:** [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

డబ్బు విషయంలో ఈ వారం అనుకూలంగా వుండదు. రాబడిలో పెరుగుదల కనబడదు. కాని, రాబడికన్నా ఎక్కువగా ఖర్చులు వచ్చివడుతవి. పొరపాటు ఆలోచనవల్ల కొంత డబ్బు యితరుల చేతిలో చిక్కుపడిపోతుంది చట్టా వ్యాపారం, లాటరీవంటి పనులలో ప్రవేశిస్తే నష్టం వస్తుంది నరాల సంబంధమైన బాధలు ఏర్పడుతవి పెద్ద డబ్బు ఖర్చు కాగా, కొంత గౌరవం, హోదా పొందగలుగుతారు. కుటుంబంలో కాంతి, పొత్యాలు తక్కువ సూర్యఉపాసన, స్తోత్రపఠనంవల్ల పై ఉపద్రవాలు చాలావరకు తగ్గుతవి. వృత్తి, వ్యాపారాలలో కొత్త మనుష్యులను చేర్చుకొంటే చిక్కులు వస్తవి 7, 8 తేదీలలో విలువైన వస్తువులు పోతవి; వ్యవహారాలలో ప్రతికూల మావవలు.

**కన్య:** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా]

ఈ వారం చాలా అనుకూలమైనదనే చెప్పవచ్చు. గౌరవం, ధనాదాయంలో పెరుగుదల వచ్చే వృత్తి మార్పులు రాగల అవకాశాలున్నవి. కుటుంబంలో శుభ, సంతోష కార్యాలు కలిగివస్తవి. స్థిరాస్తి, విలువైన వస్తువాహనాలు మొదలైనవి వృద్ధిచేసుకొనగలుగుతారు ఆరోగ్యం విషయమై మాత్రం కొంచెం జాగ్రత్తగా వుండండి. వ్యవహార విషయాలలో అనుకూలత కనబడుతున్నా, ఏ విషయమూ కొందరేగా ఒక నిర్ణయానికి రాదు దైవ పుణ్యకార్యాలు చాలా తృప్తికరంగా నెరవేరుతవి దూరమందున్న బంధువులలో ఒకరిని గురించి మనస్సుకు బాధకలిగే వార్త తెలుస్తుంది 6, 7, 8 తేదీలలో క్రమతో ప్రయాణాలు; కలివార్తలు వినడం.

**తులా:** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

గ్రహబలం అనుకూలత తక్కువ ఈ వారం కూడా చాలా శ్రమతో గడుస్తుంది రాబడి చాలా తక్కువ తలకు మించిన ఖర్చులు వచ్చివడుతవి. సౌఖ్యం తక్కువ చిన్నచిన్న దైవకార్యాలు కొన్ని నెరవేరుతవి వృత్తి వుద్యోగాలమీదగాని, చదువు సంధ్యల మీదగాని మనస్సు నిలవదు స్థిరాస్తి సంబంధమైన కోర్టు వ్యవహారాలంతో ఈ వారం కొన్ని అనుకూల మాటవలు కనబడుతవి కాని, ప్రత్యేక. డబ్బు ఖర్చు ఎక్కువ. ఏదైనా ముఖ్యమైన పెద్ద ప్రయత్నం పైన పెట్టుకొంటే కుటుంబంలోని అశాంతివల్ల నెరవేరదు. కాలం చాలా జాగ్రత్తగా గడపవలసి వున్నది. శ్రేష్ఠ సంబంధంగల ఆనారోగ్యం కనబడుతుంది 3, 4, 5 తేదీలలో తగాదాలు; డబ్బు చిక్కు; ప్రతి పనిలోను ఆలస్యం

**వృశ్చికం:** [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ]

స్థిరాస్తి, డబ్బు సంబంధమైన ఇబ్బందులు ఈ వారం చాలా చికాకుపెడుతవి మనళ్ళంతి యే మాత్రం కూడా వుండదు ఇతరుల మాటలలో మీరు పడిపోతారు. మీ ఆలోచనలు ప్రకాశానికిరావు. దేహ సౌఖ్యం తక్కువ అనుకొన్న ముఖ్య ప్రయాణాలకు అవకాశాలు యేర్పడుతవి. కాని, వారం చివర రోజులలో యిష్టం లేకుండా శ్రమతో మూడు ప్రదేశాలకు పోవలసివస్తుంది 5, 6, 7 తేదీలలో అనారోగ్యం చేసే సూచన అన్నవి; పెద్ద చిక్కులు యేర్పడకుండా హుషారుగా వుండండి వృత్తి ఉద్యోగాలలో కూడా ఈ వారం అసంతృప్తికరమైన మార్పులు కొన్ని కనబడుతవి కోర్టు వ్యవహారాలు మొండి ఎదుతవి 2, 3 తేదీలలో బంధువులతో వివాదాలు; కొద్ది ధనాదాయం, శరీరపీడన.

**ధనుస్సు:** [మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పా]

కాలాన్ని గుర్తించి మెలకువతో, మెలగడంవల్ల అనేక చిక్కులను రాకుండా చేసుకోవచ్చు ఇతరులు తగాదాలకు దారితీస్తారు మీరుమాత్రం తొందరపడవద్దు మీకు మీ ఆరోగ్యం విషయంలో యే మాత్రం కూడా అశ్రద్ధగా వుండవద్దు. రొమ్ము, కడుపు ప్రదేశాలలో సన్నసరాలు బాధచేయవచ్చు దూరప్రయాణాల విషయమై యీ వారం కొందరు ఎదినా నెరవేరడం అసంభవం వృత్తి, వ్యాపారాలలో ఈ వారం కొంత శ్రమ యెక్కువ కనబడినా గౌరవవృద్ధి, కీర్తి వస్తవి, డబ్బు రాబడి కూడా కొంతవరకు తృప్తికరంగానే వుంటుంది కోర్టు వ్యవహారాలలో అతిక్షణం మీద అనుకూలత జరుగుతుంది. 4, 5, 6 తేదీలలో డబ్బురాబడి, స్వజనంలో వివాదాలు. అసౌఖ్యం.

**మకరం:** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా]

గడచిపోయిన వారంకన్నా ఈ వారం మరికొంత మేలుగానే వుంటుంది వృత్తి వ్యాపారాలలో మంచి అభివృద్ధి వస్తుంది డబ్బు ఇబ్బందులు కూడా చాలావరకు తగ్గుతవి ఒక మిత్రుడు మీకు తగినంత సాయం చేయువలసినవారే అయినప్పటికి తాను కొన్ని చిక్కులలో పడివున్నందువల్ల మీకు యెక్కువ సాయం చేయలేడు. వ్యవహార సంధ్యాలలో విజయం, గౌరవం లభిస్తవి కుటుంబంలో కలతలు వచ్చినా అవి త్వరగా తీరిపోతవి తీర్థయాత్ర ప్రయాణాలు నెరవేరుతవి పని ముందికి ఉపయోగించే పుస్తకాన్ని కొన్ని నెరవేరుస్తారు స్థిరాస్తి లావాదేవీలలో యీ వారం అనుకూలత తక్కువ. 3, 4, 5 తేదీలలో పెద్ద ఖర్చులు, దగ్గర ప్రయాణాలు, నాడుసత్పురుషుల సహవాసం.

**కుంభం:** [ధనిష్ఠ 3, 4, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా]

గత వారం సూచించిన మంచి సూచనలు యీ వారం చాలావరకు కార్యరూపం పొందడానికి అనుకూలం ఏర్పడుతవి కొద్ది రోజులలో రాబోయే అభివృద్ధికి సూచనలు యిస్తూరు కనబడుతవి వృత్తి, వ్యాపారాలలో కొత్త అభివృద్ధికి దారి ఏర్పడుతుంది. కొంచెం ఆలస్యం ఎక్కువచ్చు స్థిరాస్తి, వస్తువాహనాలు అభివృద్ధి చేసుకోడానికి పరిస్థితులు అనుకూలంగా కనబడుతవి కోర్టు వ్యవహారాలలో ప్రతికూలత వుండదు యాత్రా సంబంధమైన లావాదేవీలలో అనుకూలత తక్కువ. త్రివుట, ఖర్చు ఎక్కువ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొనడం అవసరం 3, 4, 5 తేదీలలో స్వజనంతో ప్రతికూల సంఘటనలు, జీర్ణకోశపు బాధ; సంఘ గౌరవం.

**మీనం:** [పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి]

మీ డబ్బు యిబ్బందులు తగ్గుతవి. అయితే, పూర్తిగా నిశ్చింత యేర్పడుతుంది ఇబ్బంది ప్రతిక్షణమూ పెరుగుతూనే వుంటవి పిల్లల యోగక్షేమాల విషయమై ఆందోళన ఎక్కువగా వుంటుంది దగ్గర బంధువుల విషయమై కూడా అశాంతి ఏర్పడుతుంది అనుకొన్నట్టుగా ప్రయాణాలు సాగవు. జరిగిన ప్రయాణాలవల్ల సరియైన ఫలితం కనబడదు వృత్తి, వుద్యోగాలలో పెద్ద మార్పులు ఈ వారంలో యేమీ రావు కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో ఈ వారంలో అనుకూల నిర్ణయాలేవీ రావు. కాని, ప్రతికూలత జరుగుతుందని ఆందోళన పొందనవసరం లేదు. 6, 7 తేదీలలో వినోద, విలాసగోష్ఠి, కుటుంబపు చిక్కులు తొలగే అవకాశాలు కనబడుతవి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
నెం 147, మింటుస్ట్రీట్, మద్రాసు—1

# నీరుద్యోగం

శ్రీ

యస్. ఆర్. నంది

ఏమీకూ చింతలేకుండా—పరాయిరాష్ట్రమయితే మటుకు—సంతోషంగా ఏదో ఇంత ఉద్యోగమంటూ చేసుకొంటూ కాలం వెళ్ళబుచ్చుతున్న నన్ను అర్థస్వేచ్ఛతంతుడు, సుజీవి అని దీవన యిచ్చే నా స్నేహితులూ నన్నిహితులూ, నిజానికి నా లోపలి బాధను తెలుసుకోలేరు ఒక నేళ తెలుసున్నా, ప్రకటు తెరువు కోసం ఉద్యోగాన్ని వదుకుడ లక్షణంగా ఆదరించే మనుషులను జీవిత లక్ష్యం. జీవిత సత్యం అర్థం చేసుకోలేని మూర్ఖులని నేను తప్పనుకోట ఎవరలేదు

ఎన్నుతో ఏ దెవిమిదేళ్ళ క్రితం, మా నాన్నగారు పోయి, మా కుటుంబం మీద కష్టాల దాడి ప్రారంభంకావడంతో, చదువుకి స్వస్తివాదకం పలికి ఉద్యోగాన్వేషణ ప్రారంభిస్తే చివరికి తెలుగు దేశానికి ఐదు వందల మైళ్ళ దూరాన ఈ చిన్న ఉద్యోగం దొరికింది పెళ్ళి కావడం, యిహ నేను పోషించవలసిన కుటుంబం నా వెనక లేకపోవడంవల్ల శ్రీమతితోబాటు అర్జ పూర్ లో (ఒక విధంగా శాశ్వతంగానే) కాపురం పెట్టాను.

మే మిద్దరమే అవిన్న యింట్లో. మా అత్తవారింటివేపు వాళ్ళు గూడ అంత పెద్ద కుటుంబం వాళ్ళు కాకపోవడం వల్ల మాకూ అత్తమానం విశాలపట్టుం రావడానికి బుద్ధి పుట్టేది కాదు; ఏ ఏడాదికో ఓసారి రావడం రెండు మూడు రోజు లుండటం, మళ్లా తిరిగి వెళ్ళిపోవడం వల్ల తెలుగు దేశం మాకు చాలవరకు పరాయి దేశమే అయిపోయింది నేను తెలుగువాణ్ణని జ్ఞాపకం వచ్చే ఇప్పుడల్లా శరీరంలో గగుర్పాటు కలగడం, ఏదో విచిత్రానుభూతి పెల్లుప కావడం ఈ ప్రవాసమే కారణం.

.. నిన్నటి స్పేషల్‌లో ఓ పరిచయస్తుడు కనిపించాడు; పరిచయస్థుడంటే స్నేహితుడు కాదు ముఖం బాగా తెలిసిందేగాని, ఆతనితో నే నెప్పుడూ కనీసం మాటాడైనా ఎరుగను సముద్రపు బొడ్డు దగ్గర కారసిల్లిన జ్ఞాపకం; అంతే; కాని, ఈ పర రాష్ట్రంలో ఆ చిన్న పరిచయమే ఎందరో ఆప్తుల్ని చూసినంత ఆనందాన్ని కలిగించింది చప్పున వెళ్ళి మాటలు కలిపాను.

కుశల ప్రశ్నలు. మనదేశం వింతలు విశేషాలు అన్నీ చిన్న తర్వాత, ఆతనూ ఉద్యోగం కోసమే భార్యా పుత్ర సపరివారంగా ఇక్కడికి "వలస" వచ్చినట్టూ, స్వీయగాథ చెప్పాడు.

[ప్రవాసంలో తెలుగువాళ్లు స్వగ్రామాన్ని 'దేశం' అని వ్యవహరిస్తుంటారు]

"దయానిధి మీకు తెలుసా?" అనడిగాను మాటల సందర్భంలో.

"అర్లిపురంలో వుండేవాడు, ఆతనా?"

"ఆఁ, ఈ మధ్య చాలా కాలంగా ఆతని సంగతి తెలీడం లేదు, ఎక్కడున్నట్టో మీ కేమైనా తెలుసా?"

ఆతని కనుబొమలు ముడివడ్డాయి—"ఒకసారి ఎవరో హైదరాబాదులో వున్నట్టు అనుకోవడం విన్నానండి" అన్నాడు.

"హైదరాబాదులోనా?"

"ఆఁ, బస్సు కండక్టరుగా నట"

నా ఆశ్చర్యానికి అంతు లేకపోయింది. మనస్సుని తెలికి నట్టయింది; నో రావలిందు వుండిపోయాను

• • •

నే నెవరికైనా హృదయ మంతరతో ప్రేమిస్తున్నానంటే అది నా తెలుగుదేశం, శ్రీమతి, దయానిధే! దయానిధి చాల పామాన్యుడు; కవి కాడు, విద్వాంసుడూ కాడు, రాజకీయాలు తెలీవు; కనీసం విషయ పరిజ్ఞానమైనా అంతగా లేదు నాలోబాటు స్కూలు ఫైనలు వరకు వచ్చి ఆక్కడ రెండేళ్లు మజిలీ చేశాడు (చివరికి గింజుకొని గెక్కెలా దమకోంది) అయితే, పేదవాళ్ళయిన కలిదిండ్రులు మాత్రం ఈ దండయాత్రని భరించలేకపోయారు. పై చదువులకి కలిదిండి జాహుకు లేకపోవడం మాట అటుంచి, ఒకవేళ తెగించినా వాడు స్కూలేదనే భీతివల్ల ఆక్కడికీ ఆ కాస్తా మానించేశారు.

తర్వాత మూడేళ్లూ నిరుద్యోగావస్థ వాడిని మానసికంగా ఈ మూడేళ్లూ, జీవిత మంటే హడలెత్తి పోయేటట్టు చేశాయి వీటికి మాటికి చిల్లర పనులకి తలిదండ్రుల్ని యాచించడం కష్టమనిపించి వుండాలి వాడికి, ఒకరోజు నాకు యింత ఉత్తరం రాశాడు: పోనీ పరాయి రాష్ట్రమయితే పోయింది, ఈ నే పేమైనా ఉద్యోగాలుంటే చూడమని. ఏమున్నాయి గనక జవాబు రాయడానికి; ఒకవేళ ఆ అదృష్టమే కలిగితే తప్పక తెలిపుతూ వస్తాను

తర్వాత ఆరు నెల్లో వాడికి వివాహం కావడం, నిరుద్యోగ కన్యకోబాటు వివాహ కన్యగూడ జతకావడంతో వాడి జీవితం మరో కొత్త సమస్యని యెదుర్కొనవలసి వచ్చింది

ఆ పైన మా మధ్య అంతగా ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు

• • •

రెండేళ్ళ తర్వాత విశాఖపట్నం వెడితే ఒకనాటి పాయంకాలం దయానిధి రోడ్డుమీద కనిపించాడు.

మొదట్లో ఆనవాలు కట్టలేక పోయాను బాగా మాసిన గడ్డం, మాసికల గుడ్డలు, లోతుకు పోయిన కళ్లు, ఎముకల్ని ముద్దు పెట్టుకొంటున్న పై చర్మం, ఎండిపోయిన ఛాతి, మారిపోయిన కంఠం నన్ను ఆశ్చర్య పరిచాయి.

"ఇదేమిట్రా యిలా మనసరి పీనుగ వైపు పోయావ్?" అన్నాను, వాణ్ణి ఆపాదమస్తకం పరీక్షిస్తూ.

నవ్వాడు వాడు—చాల కరుణాపాగా—భావ గర్భితంగా నా ప్రశ్నకు తట్టుకూ—

"నిరుద్యోగం కొంత నన్ను పరించె. నా హృదయ నేస్తమా" అన్నాడు సంగీతంలో సాగదీస్తూ

వీడు కవికాడు; విద్వాంసుడు కాడు; రాజకీయాలైనా తెలీవు— పీడిలో పడ్డిన మార్పుకి నా పూర్తి ఆశ్చర్యం వ్యక్తం కాకుండానే—

"నడు వెడదాం" అన్నాడు.

"ఎక్కడికి?"

"మా వర్మశాలకి"

బయలుదేరాం దార్లో చాలా చాలా చెప్పాడు వ్యాఖ్యానాలు, విమర్శలు చేశాడు—ఆ ఉపన్యాసంలో ఒక్క ముక్కయినా నాకు అర్థం కాలేదు

తన కిష్టుడు యిద్దరు కలవలన్నాడు ఉద్యోగం లేకపోయినా పేరే కాపురం పెట్టి నెలకి ఏడు రూపాయల అద్దె కొంపలో ఆనంద యాత్ర చేస్తున్నా నన్నాడు; అక్కడా ఇక్కడా చిల్లర ఏనుగులు చేసి దావులో నిర్విరామ సంగ్రామం చేస్తున్నా నన్నాడు—ఇదేమీ కష్టం కాదన్నాడు. తెల్కిరోజుకుపుడు నా తగ్గడుకు ఏది రూపాయలు వాడి ఇద్దరు పిల్లల చేతుల్లో పళాత్తు దొరికింది; కాని వచ్చే వారానికి గ్యారంటీ లేదు"

తలపూపాడు; నిట్టూర్పు విడిచి నిశ్శబ్దంగా నిశ్వాసంలో మాటలు విడిచాడు.

"మనిషి రానురాను నైతికవిలువని, సూక్ష్మజ్ఞానాన్ని కోల్పోతాడేమో గోపీ! ఆపైన మళ్ళా మానవజాతి రాతియుగంలోకి పరిణామం చెందుతుందేమో!"

"ఏం?"

నాకు జవాబివ్వకుండానే తువాలు తీసుకొని స్నానానికి వెళ్ళిపోయాడు

రెండు పడకలు గదిచాయి

ఎవరో ఒకరు చేయగల ప్రయత్నాలన్నీ అర్థరాత్రి దాటేసరికి అయిపోయాయి. ఏవాడికి ఎవరి కుటుంబం పరిస్థితి వారిది. ఈ ఒక్క చిన్న పారిశ్రామిక కేంద్రం శక్తివివ్వగలదా!

నాలుగు నెలల తర్వాత వచ్చిన ఉత్తరం (వ్రాశాడు:

గోపీ,

నేను అశావాదిని, కాని ఈ నిరుద్యోగ వాతావరణంలో నా ఆశావాదానికి నిలువనే నుంటుంది: ఒకసారి ప్రతుకుంటే నిరాశ, మరోసారి సంసారమంటే విరక్తి. ఆత్మహత్యా ప్రయత్నం ఒకసారి (శక్తిమయింది) మా నాన్న రిటైరైపోయారు, యిప్పుడు నన్ను ఆహ్వానించారు—నేనేమైనా ఉద్యోగం చేసి పోషించగలననే ఆశతో; కాని నా జీవితాన్ని, నా మనస్తత్వాన్ని విస్తారంగా, విచిత్రంగా చిత్రించే కవులు వున్నంతకాలం మనకీ, ప్రపుత్వానికి మధ్య వంతెన ఏర్పడుతుందనేదే కలలో మాట.

—దయా

ఇదే మాటలు, ఇదే ఉత్తరం "నాకు ఉద్యోగం యిస్తానన్నావ్—ఏదీ, ఏమయిందని?" అని నన్ను ప్రశ్నించకపోయినా నన్ను హెచ్చరించాడా అనిపించింది చాల సిగ్గు వేసింది బాధపడ్డాను. ఇదే పెళిగ్గాం అనుకొని వెంటనే వచ్చేయ్యమని ఉత్తరం రాసి పోస్టుచేశాను

పోస్టుచేసిన తర్వాత నాగుండె తీవ్రంగా స్పందించ మొదలుపెట్టింది ఒక కుటుంబాన్ని భరించడమంటే ఈనాడు మాటలు కాదు ఎంతకాలం ఉక్కట్లో, వర్షకాలం బురదలో, చలికాలం వణుకులో—ఆ మా చిన్నకొంప రెండు కుటుంబాలని ఒక్కసారిగా భరించగలదా, అనే ప్రశ్న అప్పట్లో నాకు తట్టలేదు;

అయినా ఏ దీమాతో వాళ్ళ నిక్కడకు రమ్మనమన్నాను? ఉద్యోగమేది? డబ్బేది? నా సాహసానికి నాకే కర్యాత కష్టం కలిగింది శ్రీమతికి చెప్పాను. బాలపేపటివరకు మాటాడలేదు తను.

"ఆతని అదృష్టం యెలావుందో, పోపీ, నానివ్వండి మాదాం" అంది.

ఈ ఆశయంతో నా ఎదలో వ్యథ కొద్దిగా నిద్రపోయింది;

• • •

నాలుగోనాడు దయానిధి ఒక్కడూ మెయిల్లో వచ్చాడు వాళ్ళని తనవెనక తిప్పడం యిష్టం లేదన్నాడు. తెలుగుదేశం విడిచి రావడానికి తన కి మనస్కరించకపోయినా, ఒక్కడూ "వలస" రావడం, ఆకో శెక్కలోది కాదన్నాడు. మూడు జతల బట్టలు, ఒకపంచ, ఒక తువాలు, ఒక ట్రంకు—వాడి సంసారం వాటిని చూపిస్తూ "చెట్ల కింద మజిలీలు చేసే లంబాడీ సంసారాలకంటె మెరుగేగా?" అన్నాడు నవ్వి. స్నాన పానాలైన తర్వాత బయటకు వెళ్ళాం.

రైల్వేకాలనీ అంతా చూశాడు; వర్కుషాపు పూర్తిగా చూసి, ఒక విద్యుత్తు విడిచి, విచిత్రమైన ప్రశ్న వేశాడు.

"ఈ షాపు మీద నాలుగు బాంబులు వేస్తే?"

నేను మొదట కకిలుణ్ణయినా, వాడి వేపు చూసి అప్రయత్నంగా గొంతుక మూసుకుపోయింది

"ఒక పాతికవేలమంది నిరుద్యోగు లవుతారు; రెండు లక్షలమంది తిండిలేక అల్లాడుతారు—అంతేగా!" అని తేల్చేశాడు, ఆ నవ్వులోనే.

నాలుగు దినాలూ యిలా తిరగడం వాడికి విరక్తి కనిపించినట్టుంది. ఒకనాడు అడిగాడు;

"అయితే యింతకీ నన్నెందుకు యింత అర్జంటుగా రమ్మనమన్నావ్?"

సమాధానం ఏం చెప్పడానికి తోచలేదు "ప్రయత్నాలు చేద్దామని, నువ్వు దగ్గడుంటే మంచిది కదా అని రప్పించాను" అన్నాను

అప్పటికి ఊరుకున్నాడు; రాత్రి భోజనాలయిన తర్వాత—

"ఇలా ప్రయత్నాలు చేస్తే నేను ఉద్యోగం చేసినట్టే; బట్టలు నలగని "బాబు" పని కోసం ఎదురుచూడ నవసరంలేదు; అంతకాకనిసం. నా పొట్టకోసమైనా ఏదో కూలిపని చెయ్యకపోతే యెలా?"

[బెంగాల్ రాష్ట్రంలో గుమాస్తాలని "బాబు" లంటారు.]

ఒకనాకకప్పుడు (మాని వానాకాలం చదువులని వెక్కిరించే రోజుల్లోనే;) ఈ చదువుకున్న పిల్లల్ని పెద్దలుచూసి "చదువుకున్న బాబుడు, మీ కిలాంటి పనులేమిటి నాయనా" అంటే, ఛీ అని అత్మ యెదురు తిరిగేది కాని ఈనాడు ఆ మనిషే ఆ అభిమానాన్ని కూడుగోడువల్ల విడిచి తన అంతస్తుకి సరిపడని చిన్న పనికోసంగూడ దయారవుతున్నాడంటే మనిషి ఈనాటి సమాజంలో ఏకాకి దిగజారిపోయాడో యోచించింది

సోమవారంనాడు నే నెంత వారిస్తున్నా వినిపించుకోకుండా కూలిపనిలోచేరాడు దినకూలి, రోజుకి రూపాయి; చెయ్యవలసిన పని, పచ్చుషాపులో ఇనప ముక్కలు, మెషిన్లు కర్కే చెత్తా చెదారం తట్టలలోకి ఎత్తి మోయటం;

ఆ పాయంకాలం వచ్చాడు యేదో చెన్నిది దొరికినట్టు

"ఆదేదో మనలాంటివాళ్ళు చెయ్యగూడని పనన్నావ్?" అన్నాడు-

"అవును"

"ఇంకా నయం; ఆ "వలికాని" కూలి పనికోసం ఎదురుచూడ నవసరంలేదు; అంతకాకనిసం. నా పొట్టకోసమైనా ఏదో కూలిపని చెయ్యకపోతే యెలా?"

"అవును; ఈవారం ఏమ్మి ఆ పని, అప్పుడప్పుడు నేను వూహించిన దానికంటె మాటుగానే జరిగిపోయింది అది పోనివ్వండి. రేపే నేను వెళ్ళిపోతాను నన్ను హృదయపూర్వకంగా క్షమించా ననండి చాలు"

నా కల తీసినట్టయింది అభిమానం తిరగబడింది. అరిచాను, నన్ను నేను మరచి—"వీల్లేదు నువ్వు వెళ్ళడానికి వీల్లేదు"

"వెళ్ళాలి గోపీ నీకు చెప్పడం మరచాను: మర్నాడు మధ్యాహ్నం ఉత్తరం వచ్చింది. మా నాన్నకి బాగులేదని"

నా అనుమానం నిజం: ఆ విషయం నేను నమ్మలేదు: నమ్మిన వాడి హృదయాన్ని ఈ సంపటనే గాయపరిచిందని భావించాను.

మర్నాడు విశాఖపట్నం వెళ్ళిపోయాడు, దయా

నాలుగోనాడు ఉత్తరం రాశాడు: తన తండ్రి పోయినట్టు.

• • •

ఈ సంఘటన నా హృదయంలో చేసిపోయిన గాయం చాలకాలం వరకు మాన్నలేదు శ్రీ అంటే నా కెంత గౌరవభావం వుండేదో అంతా ఏహ్యంగా మారిపోయింది. శ్రీమతిని నేను క్షమించలేకపోయాను. ఆమెను చూసినప్పుడల్లా నా కోపం దుఃఖంగా మారడం, ఆమెను చాలవరకు తప్పాత్తప్పే దెట్టు చేసింది ఆమె హృదయ దౌర్బల్యం ఒకనాడు పిరికి మాత్రచేసేసింది;

"నన్ను క్షమించరూ" అంటూ, నా కాళ్ళని పెనవేసుకొని ఏడ్చింది

దియానిధి కళ్ళలో కదిలాడు వాడి నిర్మల ప్రేమ కోమల స్నేహం, హృదయవైశాల్యం శ్రీమతిని క్షమించేటట్టు చేసింది

"నువ్వు చేసింది యెంత తప్పో తెలుసా?" తలవంచుకొని మూగగా జలజలా కన్నీరు కార్చింది నాకు జాలిచేసింది

"వాణ్ణి 'మనమే' నిరుద్యోగిగా చేశాం; 'మనమే' వాడి పరుద్యోగానికి అసహ్యించుకొన్నాం రేపు వాడు వినుగెత్తి, విరాశతో ఆత్మహత్య చేసుకొంటే 'మనమే' కారకులమవుతాం"

నా నోరు మూసి వంటి పిల్లలా యేడ్చింది శ్రీమతి.

• • •

తర్వాత దయానిధి చాలకాలంవరకు ఉత్తరాలు వ్రాయలేదు నేను రెండు మూడుసార్లు రాసాను కాని ఒకదానికీ సమాధానంలేదు. చివరి ఉత్తరంలో నా అభ్రకను యిచ్చాను; అది మాత్రం పక్షం దినాల తర్వాత డి ఎల్. ఓ అఫీసునుంచి తిరిగొచ్చింది

దయానిధి విశాఖపట్నంలో లేదన్నట్టు తేలింది. ఎక్కడైనా వరాయి వూళ్ళో ఉద్యోగం దొరికిందేమో అనుకొన్నాను వాడు యెక్కడయినా సుఖంగా వుండడమే చాలని లోలోనే ప్రార్థించుకొన్నాను. అయినా నాకు వాడు ఉత్తరాలు రాయకపోవడానికి కారణం నాకు అర్థం కాలేదు.

అమధ్య ఒకసారి విశాఖపట్నం వెళ్ళినపుడు దయానిధి తోగట్టా ఏమైనా ఎవరికైనా తెలుసునేమో అని అడిగి చూశాను. ఎవరూ ఆతని విషయం అంతగా పట్టించుకున్నట్టు కనిపించలేదు ఒక పెద్ద మనిషి మాత్రం ఆతని తండ్రి గురించి కొంతవరకు చెప్పాడు వాగా అప్పుల పాలైపోయాడేమో, రిటైరైన తర్వాత వచ్చిన డబ్బంతా అప్పులాళ్ళే తీసుకున్నారని, అదే మనోవ్యాధితో ఎవరికీ కళ్ళ మూసాడన్నట్టు చెప్పాడు .. దయానిధి ఆచూకీ మాత్రం యెవరూ చెప్పలేదు

• • •

నిన్న విశాఖపట్నంనుంచి వచ్చిన పెద్దమనిషి దయానిధి హైదరాబాదులో అస్సు కంపెనీలో పనిచేస్తున్నట్టు చెప్పిన తర్వాత మళ్లా నా మనస్సంతా తల్లోలమయింది లోకమంతా ఏవి పట్టుకొని వాడిమీదే కనీ బూని బుసలుకొట్టుతున్నట్టనిపించింది ఇంకా వాడు దేశద్రిమ్మరే! ఏ క్షణాన యెక్కడకి వలసపోతాడో తెలీదు. చివర క్షణాలో ఏ నిమిషాన ఆ గారిలో దీపం నింపుకొంటుందో అగమ్యగోచరం మన పూర్వులు దేశద్రిమ్మరులై తిరిగే నాటికి, యింత నాగరికత వాళ్ళకి లేదు కాని ఆ 'స్థితి' మాత్రమే ఈ నాటికి మనిషిని విడనాడక పోవడం ఆశ్చర్యంగా లేదూ?

ఆ మూడోనాడు రాజమండ్రివింది మా చినబావ మరది తన పెళ్ళికి రమ్మంటూ ఉత్తరం రాశాడు. వెళ్ళక తప్పదు. బయలుదేరాం.

పెళ్ళి హడావిడిలో నేను కాలేజీ దగ్గరకి వచ్చేటప్పటికి, వెనకబడ్డాను. బాగా తికమకగా ఎండ కాస్తుందేమో దాహంతో గొంతు కార్చుకపోయింది. షోడా తాగడానికి కొట్టు దగ్గ

# సాహిత్య గోష్ఠి

## తెలుగు నుడి దండలు

శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు 1950 ఫిబ్రవరి నెలలో సూర్యాపేటలో జరిగిన 27 వ ఆంధ్రదేశగ్రంథాలయ మహాసభ నిర్వహణాధ్యక్ష సమావేశంలో "తెనుగు నుడి దండలు" అని ఒక వ్యాసం చదివారు క్రీస్తు శకం 1610-1637 మధ్యకాలంలో రచింపబడ్డ "పాడవ్వపీస విషంబువు" మొదలు "సూర్యరాయాంధ్ర నిఘంటువు" వ్రాయబడ్డ దాదాపు వంద, పన్నెండు నిఘంటువులను గురించి వ్రాస్తూ, అందులో సమగ్రాంధ్ర నిఘంటు నిర్మాణావశ్యకతను నిరూపిస్తూ తమ "నుడికడలి"ని గురించి, తన్నిర్మాణ విధానాన్ని గురించి కొంత వ్రాస్తూ విందారు—శ్రీ శాస్త్రిగారి యీ "తెనుగు నుడిదండలు" వ్యాసాన్ని "ఆంధ్రదేశ గ్రంథాలయ సంపుటం" వారు మొన్నమొన్న ఒక చిన్ని పుస్తకరూపంలో ప్రచురించారు. దీనికి తిలకంగా మిత్రులు శ్రీ జయంతి మల్లారావుగారు "ఉన్నుమాట"ను, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు "పరిచయా"న్ని రచించి, ఈ చిన్ని పొత్తానికి మరింత అందాన్ని సమకూర్చారు.

"నిఘంటువు" అనే పదానికి సరైన తెలుగు పదం "నుడిదండ" అని—దీనికైనా సరైన తెలుగుపదం కాదు "తెలుగు నుడి"ని చెప్పాలంటే శ్రీ మారేపల్లివారే చెప్పాలి అని పిస్తుంది ఈ "తెలుగు నుడి దండలు" వ్యాసంలో శాస్త్రిగారు అనేక విషయాలు వ్రాశారు వారు చెప్పే కొన్నికొన్ని విషయాలు వింటే, చిన్నవారు "విజంగా శాస్త్రిగారు ఈ విషయం చెబుతున్నారా! మనవి చెప్పలేనా! యేమైనా భ్రమగాని పడడం లేదు గదా!" అన్నంతగా కలవరపడతారు దీనికి కారణం నిజంగా చెప్పాలంటే వారి "దాన్యభావమే" కారణం. వారికున్న అన్యభాషా దురభిమానమే కారణం వారికున్న "స్వదేశభాషా విరహిత భావమే" కారణం.

శ్రీ మారేపల్లి వారికున్న భావాల్లో ముఖ్యమయింది "తెలుగు స్వతంత్ర భాషగా మనగలదు దాని మనుగడకు సంస్కృతభాషా సంపర్కం అక్కరలేదు"-అనేది సంస్కృత భాషా ప్రభావం తెనుగుతనాన్ని మూడు వంతుల ముప్పాతిక భాగమూ నిండిన కూడా వారిదొక అభిప్రాయం. సంస్కృతభాషా సంపర్కంవల్ల మాను తెనుగు నశించింది అనేది శ్రీ శాస్త్రిగారి అభిప్రాయంగా వుంటం వల్లనే ఇవి నేడు అని అక్షరాలా మమ్మాటికి నిజమని నొక్కి చెప్పవలసిందే.

"తెనుగు వండితులు మనుకొనువారు కొందరున్నను నిజమునకు తెలుగులో ఇన్నుకు వండితులు లేరు"అని శాస్త్రిగారు "నుడిదండల" వ్యాసంలో వక్కాణించారు. ఈ శాస్త్రిగారి వాక్యాన్ని శిరసావహించని పండితులు నేటికి లేరు మాను తెనుగు విషయమై సరైన శిక్షణ జంగి సరైన నిఘంటువు లేనందుకే "సరైన తెలుగు పండితుడు" తయారవడం సంతవిస్తుంది ఆ విధంగా జరగిక పోతే "తెలుగులో పండితులు" మున్నుండు కూడా వుండరు అనే చెప్పవలసి వస్తుంది.

సంస్కృతభాష మన మాను తెనుగుకి యెంతనష్టాన్ని కల్గించిందో, ఎన్ని నానుడులని మూపుమాపి వాటిస్థానాన్ని తా నాక్రమించిందో చెప్పలేముదివరికి ఎల్లప్పుడూ వ్యవహారంలో వుండే తెనుగుపదాలే అర్థం మరచిపోయేంత దుస్థితికి వచ్చింది మన్నుకి ఒక్క విషయం వ్రాస్తాను

"దేవుడు అనే శబ్దము వదవుంటికి ఒకటి దానికి సరైన తెలుగుపదం చెప్పండి!" "అని ఒకసారి ఒక సభాపతేక మీద తర్జనపడిన ప్రసిద్ధ పండితుల్ని ఒకరిని అడిగాను దానికి సమాధానంగా వారు-"దయ్యము" అనేది తెలుగు" అని వెంటనే అన్నారు దానికినేను "దయ్యము అనేది సంస్కృతపదమైన "దైవ" శబ్దానికి విశ్వతిగదా! అసరైన మాను తెనుగులో స్వతంత్ర పదం కావాలి అదీ కాక మహద్వాచకమైన దేవుడు అనే దానికి మహద్వాచకమైన సరైన తెనుగు పదం నే నడుగుతున్నాను "దయ్యము" అల్పద్వాచకం గదా! మరి మహద్వాచకమైన తెలుగు పదం ఎదం యేమిటి"—అని అన్నాను. ఆలోచించి ఆలోచించి నెత్తిగోక్కుంటూ కనుబొమలు ముడిపడడంతోపాటు-"యే మి.. దో.. నం.. డి... మాను తెనుగు పదాలు తెల్పుకోవడం కష్టం సుమండీ"-అని మెల్లిగా నవిగి వచ్చిన్నారు పాపం ఆ పండితులు మాను తెనుగు సంబంధమైన యే సందేహం తీరలన్న పామరజాతిలోకి వెళ్ళి వారి శబ్ద సంపత్తిని తుదించితే కష్ట సందేహాలు తీరతాయంది" అన్న నా సమాధానం విన్న ఆ ఎండితవద్యాడు "దేవుడికి తెలుగు పదం వున్నదా!"అని తిరిగి నన్నే యెదురు ప్రశ్న వేశారు-చిరునవ్వుతో సమాధానమిచ్చి' ఆశ్చర్యంతోపాటు వంతన్నాకూడా కల్గించారు" అని వారి నోటమాటలు విన్నాను

పామర జాతిలో చాలమంది "ఎల్లయ్య" "పుల్లయ్య" వంటి పేర్లు పెట్టుకుంటారు "ఎల్లయ్య" అంటే "ఎల్లన్ + అయ్య = ఎల్లయ్య = (పిల్లావికి తండ్రి) అంత కూ తండ్రి అని దాని అర్థం—దేవుడు అనడానికి సరైన పదం "ఎల్లయ్య" కీపికి రుజువంత మాయం "ఎల్లయ్య" "ఎల్లి" అనేవి ఎల్లయ్య, ఎల్లమ్మ అనే అందాలకి "దేవుడు" అని అర్థమని, ఎల్లమ్మ, ఎల్లి అనేవి "దేవత" శబ్దార్థాలయ్యాయి మన పండిత లోకంలో మెంత మంది కి తెలుసు వన గలరు "ఎల్లయ్య అని ఎల్లమ్మ" అని ఇత్యాదులుగా పేర్లు పెట్టుకొనే సరైన అర్థమైన తెలుగువిద్దల్ని "పిల్లి పుల్లయ్య"లమోవడం మన తెలుగువ్యక్తులనే బయట పెట్టుకోవడమయ్యేనే! ఎల్లయ్యకు "ఎల్లతేలు" అని శాస్త్రిగారి వ్యవహారం మనకాను తెనుగులో వున్న గొప్ప విశేషమేమిటంటే "చిన్నపదం" పెద్ద అర్థాన్ని ఇవ్వడమే. ఈ సందర్భంలో ఒక చిన్ని సంఘటన చెప్తాను వినండి

1941 వ సంవత్సరంలో "సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ" వారు విశాఖపట్టణంలో "నౌకా నిర్మాణ కార్యశాల"న్ని యేర్పరచుకొని పెద్ద సభ జరిపారు దానికి అధ్యక్షులుగా బాబూ రాజేంద్ర ప్రసాద్‌గారు (మన దారతదేశానికి ప్రస్తుత ప్రెసిడెంట్) వచ్చారు ఆ సభలో శ్రీ మారేపల్లి శాస్త్రిగారు కొన్ని పద్యాలు పదివారు-ఆ పద్యాల్లో మొట్టమొదటి పద్యం మొదటిపాదంలో "ఇది 'బొడి'యుండు తావు" అని ఒక వాక్యం వుంది. ఇది వినేసరికి మన యూనివర్సిటీలో బి. ఎ చదువుతున్న తెలుగు విద్యార్థులు అపహాస్యంగా "ఇంకా వయం 'బొడి' అన్నాడు 'పొది' అన్నారు కాదు"అని కిలకిల నవ్వుతున్నారు.-"ఇది చెవులారావిన్న మిత్రులు శ్రీ గొబ్బూరి వెంటానంద రాఘవరావుగారు చాలా నొచ్చుకొని-నిజమే! తెల్లవారిలేస్తే యేడుగంటలు కాకుండా ఆగుతు కలిగిన బ్లేళ్ళతో (స్కైవేపోక్లాస్) నొక్కోవడమే ముఖ్యంగా నేర్చుకొన్నమీకు 'బొడి' మాత్రమే కన్పడుతుంది గాని యింకో "బెందుకు కన్పడుతుంది!-" అని 'బొడి'ని గురించి వివరంగా చెప్పి ఆపిల్లల్ని సిగ్గుపరచారు.

'బొడి' అనేది రెండే రెండక్షరాల తెలుగు పదం-దీని అర్థం "పొకారిమ్మట స్థానం" అని-'షిప్-బిల్డింగ్ - యార్డ్' అనే మూరాలా రెడు ఇంగ్లీషుపదంకంటే 'నౌకానిర్మాణస్థానం" అని మూడుపదాలతో కూడుకున్న సంస్కృత సమానంకంటే "బొడి" అనే సరళమైన మన తెలుగుపదం- రెండేరెండక్షరాల తెలుగు పదం యెంత మందిదని చెప్పారు? తెలుగు తనాన్ని గుర్తించలేని తెలుగు విద్వదు దాన్ని తెల్పుకుందామనే అవకాశమైనా లేని తెలుగు విద్వదు 'బొడి' అంటే 'పొది' గుర్తు తెచ్చుకోక మరి యింకేం చెయ్యగలరు?

వరినాథు నాటడానికి కృష్ణాజిల్లారైతులు 'ఊడ్పుట' అని అంటారు ("ఊరుపుకి పెత్తున్నారా? ఊరుపుకు ఊరుపుతున్నారా? ఇత్యాదులు వ్యవహారాలు) "నాట్లు వున్నవి గాని ఊడపడమేమిటి? దీనికు పెట్టి అనాలి గాని ఊడపడమేమిటి? దీనికు పెట్టి ఒక్కొక్క ప్రభుత్వకాలపు సంబంధించిన సమాచారం సమగ్రంగా ఇవ్వబడింది జనాభా వివరాలు మొదలు. సంవత్సరంలో జరిగిన వివిధ చట్టాలు, 'అజపాటలలో అండెవేసిన ఇండియా నిపుణుల పేర్లవరకు దీనిలో వున్నవి. ఎన్నికలకు సంబంధించిన శీర్షిక మినహా (134 పేజీలు) మిగిలిన శీర్షికలు ఒక్కొక్కదానికి 15 పేజీలు కేటాయించడం సమంజసదగిన విశేషమని చెప్పవచ్చు ఇండియాలో ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తున్నదీ తెలుసుకొనదలచిన వారికి "ఎన్నికల శీర్షిక హెచ్చుగా ఉపయోగించగలదు, అయితే ఎన్నికలు ప్రతి ఏటా జరగవు కనక, ఆ భాగాన్ని విడిగా ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి ప్రత్యేకంగా ప్రకటించి ఈ సంపుటిలో 15 పేజీలలో, సంక్షిప్తం చేసిన జనరల్ ఇన్‌ఫర్‌మేషన్‌ను మరింతగా పెంచి ఆ 135 పేజీలను అందుకు కేటాయించడం చాలా అవసరం

పోతే, శాఖలవారీగాను, రాష్ట్రాలవారీగాను సమాచారాన్ని సమకూర్చినప్పుడు, ఆయా రాష్ట్రాల "మ్యాప్"లను కూడా ప్రకటించివుంటవలసింది ఇండియా ప్రభుత్వం తరపున "రిపరెన్సు మాన్యుయల్" ప్రకటించబడుతున్నప్పుడు, అది సర్వవిధాలా సమగ్రమైనదిగా వుండి, పౌరదరకు సామాన్య పౌరులకుకూడా అందుబాటులో వున్నప్పుడు కాని ప్రభుత్వం ఎచురణగా అది అందరి మన్నన పొందదు

అనే దానికి 'గుర్తుతున్నారు' అని అర్థమని తెలియనివారు ఊర్పుట" అనేసరికి 'ఏర్పుట' గుర్తు చేసుకోవడంలో తెప్పేమీ లేదు—ఒక ప్రాంతంలో వున్న పదాల్ని మరో ప్రాంతం వారు నిరసించకుండా వాటి మూల రూపాల్ని విగూడుమైన అర్థాల్ని తరచి బయటికి లాగినప్పుడే, ఒకరి శబ్ద శక్తి నొకరు కించపరచుకుంటే లాభం లేకుండా పరస్పరం గుర్తించినప్పుడే.' ఆ దాపా పదజాలాన్ని బయటికి పెలించి మళ్ళీ అడుగున ఎదిపోకుండా మనసం చేసుకున్నప్పుడే తన జాను తెనుగును తాను గొంచిందు కొన్నప్పుడే, మన తెనుగు జాతికి ముక్తి లభిస్తుంది- శక్తి లభిస్తుంది- లేదా "అంతంత మాత్రంగా తీవ్రంగా ఎరిశోధన చేస్తేగాని అల్పంగాని పరిస్థితిలో వున్న మనజాను తెనుగు పేరికి తెనుగు పండితులైన పండితులకు దురవగాహమై జనవాణిలో మాత్రం మిగిలి వున్న మన జాను తెనుగు మరింతగా మరుగున పడి నశించి తెనుగుజాతి నామమాత్రపు తెనుగుజాతి కావడం ముమ్మాటికి నిజం

కాబట్టి లోగడ నేను చేసిన విజ్ఞప్తి వనునరించి, ఆయా వృత్తుల్లో మిగిలివున్న జాను తెనుగు (వృత్తిపదాలు) పదాల్ని ఓపికతో సేకరించి సంపుటం చాలా అవసరం అది తెలుగు విద్వల ధర్మంకూడా!

శ్రీ శాస్త్రిగారు లేవదీసిన కొన్ని వాదాలు చూస్తే పండితులు కొందరు ఆశ్చర్యపోతారని ముందే పేర్కొన్నాను.

"అన్ని భాషలకీ మూలం సంస్కృతం సంస్కృతంలోనుంచే అన్ని భాషలూ పుట్టాయి తెలుగు సంస్కృతంలోనుంచి, సంస్కృత భాషావిశ్వతన్వరూపమైన ప్రాకృతంలోనుంచి పుట్టింది"—అని బల్లలు గుద్దివేస్తే పెద్దపెద్ద పండిత ప్రకాండులు "సంస్కృతం కంటె 3 000 సంవత్సరాలకు ముందున్నది మా తెలుగు" అనే మాటవింటే అమ్మో! యింకేమైనా వుందా! గుండెలు గుద్దుకోవడం కాదు, కొంచ మురిగివట్టు గుండెలు బాదుకోవా!

శ్రీ సునీతి కుమార ఛటర్జీ (వారిని "సంస్కృతము క్రీస్తుకుముందు 500 ఏండ్లనాటిది తెనుగు మాట్లాడు వారు క్రీస్తుకుముందు 8,500 క్రింటనే భరత ఖండమున ఉండిరి"-అను వ్యాఖ్యాలు మిక్కిలి విజువ గిలవనీ, తెనుగుకు 'అంటే 'తెలుగు ఎలుకు' అని తెల్పుకోగల పండితులెందున్నా రవగలం?

ఆ 'తెలుగు నుడిదండల' వ్యాసంలో శ్రీ శాస్త్రిగారు తమ 'నుడికడలి' గురించిన వివరాలు సంక్షిప్తంగా కొన్ని వ్రాశారు- 'నుడికడలికి సంబంధించిన కొన్ని విశేషాలు తెల్పుకొన గోరేవారు "తెలుగు నుడిదండల" చూచి తెల్పుకోవచ్చు-ఆ చిరుపొత్తం "ఆంధ్రదేశ గ్రంథాలయం, పటమట (కృష్ణాజిల్లా)" లభిస్తుంనూకు వ్రాస్తే లభిస్తుంది.

## కావ్యంలో ధ్వని

శ్రీ తిరుమేగళావార్లుగారి ప్రసంగం

గుంటూరు, జూలై 24—ఇటీవల జరిగిన 'ఆంధ్ర సంఘ' సమావేశంలో ఆంధ్ర ధ్వన్యాలోక మహాగ్రంథకర్తలు శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులుగారు ఇట్లు ముద్రు వేసారు

"కావ్యానికి ధ్వనిప్రాణం వంటిది ఏదైన వాక్యం విన్నవుడు శ్రవణ మాత్రంనలే తోచు శబ్దగతమగు ఎన్నంగాక తదతిరిక్తమగు నవాంతరం సహృదయులకు స్ఫురించి వారాలచిత్తములకు ప్రకటితిని ప్రసన్న రాసురత్వాను కలిగించుచుండును అట్టి వాచ్యార్థమున కన్న భిన్నమగు వర్ణస్ఫురణం ధ్వని అనిపించు కొనును.

"ధ్వని అనేకవిధాల కావ్యమున ప్రతిపాదిత మగుచున్నది పదార్థోక్తిధ్వని, ప్రాధాన్యోక్తిధ్వని మొదలగునవి తెలుగు కవులతి లాపమవుతో శబ్ద రచనలందున్ని బట్టిందారు శృంగార రసమును కావ్యములో అద్భుత ప్రౌఢితో సమ్మేళనం చేసినవారు మహాకవులు తెలుగులోనే ఉన్నారు, అంతటి లోతులకు సంస్కృత కవులుగూడ పోలేక పొయినారని నాకు తెలిసినంతవరకు నేను చెప్పగలను "

తర్వాత విజయ విలాసకర్త చేమకూర రచించిన వెంకటకవి పద్యములొకటి రెండు ఉదాహరించి అవాచ్యులవారు అందలిధ్వనిని విస్పష్టంగా శ్రోతలకు చెప్పారు

ఉపన్యాసానంతరం శ్రీ ప్రభాస వెంకటసుబ్బయ్యగారు శ్రీ కృష్ణరాయబారం హరికథ గానం చేశారు.



# వ్యాసపుష్పం

## భారతదేశం భోగట్టా

ఇండియన్ యూనియన్‌లో ద్విగుణీకృతంగా సాగుతున్న అనేక రకాల అభివృద్ధి ప్రణాళికలకు, సవధారక వర్షానికి చెందిన అనేక ప్రధాన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రయోజన సంస్థలు, వ్యక్తులు సేకరించి అనేక రకాల రిపరెన్సు పుస్తకాలను ప్రచురించినవి అవి ఎంత సమగ్రమైనవిగా వున్నప్పటికీ, వాటి ప్రయోజనం పరిమితమైనదిగా వుంటున్నది. అందువల్లనే అటు ప్రజలు ఇటు ప్రభుత్వాలు కూడా "అధికార సమాచారం"గా గుర్తించదగిన విషయాలను ఇండియాప్రభుత్వం సమాచార శాఖవారు "ఇండియా రిపరెన్సు యాన్యుయల్"గా సారీనా ప్రచురించడానికి పూనుకున్నారు. 1953 కు సంబంధించిన తొలి సంపుటి విజయ దు 5-0-0 రాయల్ సైజులో 425 పేజీలలో అందంగా ముద్రింపబడిన ఈ సంపుటిలో మొత్తం 31 శీర్షికలు వున్నవి. ఒక్కొక్క శీర్షికలో ఒక్కొక్క ప్రభుత్వకాలపు సంబంధించిన సమాచారం సమగ్రంగా ఇవ్వబడింది జనాభా వివరాలు మొదలు. సంవత్సరంలో జరిగిన వివిధ చట్టాలు, 'అజపాటలలో అండెవేసిన ఇండియా నిపుణుల పేర్లవరకు దీనిలో వున్నవి. ఎన్నికలకు సంబంధించిన శీర్షిక మినహా (134 పేజీలు) మిగిలిన శీర్షికలు ఒక్కొక్కదానికి 15 పేజీలు కేటాయించడం సమంజసదగిన విశేషమని చెప్పవచ్చు ఇండియాలో ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తున్నదీ తెలుసుకొనదలచిన వారికి "ఎన్నికల శీర్షిక హెచ్చుగా ఉపయోగించగలదు, అయితే ఎన్నికలు ప్రతి ఏటా జరగవు కనక, ఆ భాగాన్ని విడిగా ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి ప్రత్యేకంగా ప్రకటించి ఈ సంపుటిలో 15 పేజీలలో, సంక్షిప్తం చేసిన జనరల్ ఇన్‌ఫర్‌మేషన్‌ను మరింతగా పెంచి ఆ 135 పేజీలను అందుకు కేటాయించడం చాలా అవసరం

పోతే, శాఖలవారీగాను, రాష్ట్రాలవారీగాను సమాచారాన్ని సమకూర్చినప్పుడు, ఆయా రాష్ట్రాల "మ్యాప్"లను కూడా ప్రకటించివుండవలసింది ఇండియా ప్రభుత్వం తరపున "రిపరెన్సు మాన్యుయల్" ప్రకటించబడుతున్నప్పుడు, అది సర్వవిధాలా సమగ్రమైనదిగా వుండి, పౌరదరకు సామాన్య పౌరులకుకూడా అందుబాటులో వున్నప్పుడు కాని ప్రభుత్వం ఎచురణగా అది అందరి మన్నన పొందదు

—నరసింహారావు

# నిర్వాసుల అస్తిపాస్తులు

## చరాస్తికి సంబంధించిన వివిధాంశాలపై ఇండియా, పాకిస్తాన్‌లకు ఒడంబడిక

(పాకిస్తాన్‌లో "ఆంధ్రపత్రిక" ప్రతినిధి జామీల్ సిద్దికీ) కరాచీ, జూలై 31—ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల నిర్వాసుల అస్తిపాస్తుల సలహా దాన్లు జరుపుతున్న చర్చలలో ఉభయదేశ నిర్వాసుల చరాస్తికి సంబంధించిన వివిధాంశాలపై ఒడంబడిక కుదిరింది.

ఈ సలహాదారుల సమావేశం జూలై 27వ తేదీన ప్రారంభమై సక్రమంగా కొనసాగుతున్నది ఐదు రోజులుగా ఉభయదేశాల ప్రతినిధులు, అరికొందరు రోజూకు కనీసం మూడు గంటలసేపన్నా చర్చలుజరుపుతున్నారు

మూడు రకాల నిర్వాసుల అస్తిపాస్తుల వివాదాలున్నాయి

(1) బ్యాంకి బాకాలు, సేఫ్టీ, ఇతర స్వంత ఆస్తులవంటి చిరాస్తికి సంబంధించినవి

(2) వ్యవసాయ యోగ్యమైన భూములు, గ్రామాలలో ఆస్తులు

(3) పట్టణ ప్రాంతాలలోని స్థిరాస్తులు

సలహాదారుల మహాసభలో ఇంతవరకు చరాస్తిని గురించి చర్చలు జరిగాయి, దానిని గురించి ఒడంబడిక కుదిరినట్టు కూడా వార్తలు చేయబడుతున్నాయి

వ్యవసాయ భూముల విషయమై విన్నటి నుంచి చర్చ ప్రారంభమైంది కాని, ఒడంబడిక కుదిరేదాక ఇంకా రాలేదు ఈ వివాద పరిష్కారానికి చాల ఓరిమి, చాతుర్యం అవసరమని భావించబడుతున్నది

పట్టణ ప్రాంతాలలోని స్థిరాస్తి సమస్య ఇంకా చర్చకు రాలేదు వచ్చేవారం మధ్య వరకు చర్చకు రాకపోవచ్చు కూడా

ఈ చర్చల పర్యవసానాన్ని తమతమప్రజలకు తెలుపడానికి ఎంతకాలం పడుతుందో సమావేశంలో పాల్గొంటున్న పత్రికలు కల్పితంగా చెప్పలేకుండా వున్నారు.

## ఆయుర్వేదం-ఆధునిక వైద్యం

### సమన్వయం అవసరమని అమృత్‌కౌర్ అభిభాషణ

దేహ్రాడూన్, జూలై 31—శాఖూర్ దత్‌శర్మ ధర్మార్థ ట్రస్టు వారు స్థాపించిన ఆయుర్వేద పరిశోధన సంస్థకు ఇండియా ఎచురుకు ఆరోగ్య శాఖా మంత్రి రాజకుమారి అమృత్ కౌర్ ప్రారంభోత్సవం జరుపుతూ, భారతదేశంలో అధునిక వైద్య శాస్త్రానికి, ఆయుర్వేదానికి, సంబంధించిన ప్రధానలక్షణాల సమన్వయం గల సంశ్లిష్ట వైద్యవిధానాన్ని రూపొందించవలసిన అవసరముందని అన్నది

"ఈ పద్ధతిని రూపొందిస్తే, అనునాతన వైద్యశాస్త్ర బోధనలో ఆయుర్వేదాన్ని ఎంత వరకు, ఏ విధంగా బోధించాలో నిర్ణయించడానికి ఆయుర్వేద సూత్రాల శాస్త్రీయ పరిశీలన అవసరం కాగలదు." అని ఆమె అంటూ ఇంకా కింది విధంగా వివరించింది

"ఆయుర్వేదాన్ని శాస్త్రీయంగా పరిశీలించక పోతే, దాని ఫలితాలు ఇండియాలోని, ఇతర దేశాలలోని శాస్త్రజ్ఞుల ఆమోదం పొందకపోవచ్చు. ఈ ఎరిశోధన సంస్థ స్థాపకులు అలాటి పరిశీలన జరిపి ఆయుర్వేద శాస్త్రీయ మైనవిగా అమూల్య సేవచేసినవారౌతారు.

"ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో శాస్త్రీయమైన ఎరిశోధన జరవడం వల్ల ఎక్కువ శ్రద్ధ ఏర్పడింది ఆధునిక, ఆయుర్వేద వైద్య విధానాలలోని ప్రత్యేక లక్షణాల సమన్వయంతో సంశ్లిష్ట వైద్య విధానం రూపొందించడం ఈ ఎరిశోధనల లక్ష్యం

"ఆయుర్వేద ఔషధాలను శాస్త్రీయంగా పరిశీలించవలసి వుంది ఆలాటి ఎరిశోధన లెందరలో అమూల్యమైన ఫలితాలివ్వగలదు ఆయుర్వేదాన్ని శాస్త్రీయ దృష్టితో ఎరిశోధనకు ప్రోత్సహించడంలో ఇలాంటి సంస్థల పాత్ర అతిముఖ్యం ఈ దిశగా ఆదర్శంగా ఇతర ప్రదేశాలు తమవద్ద వున్న డబ్బులో పరిశోధన సంస్థలను వెలకొల్పగలవని ఆశిస్తున్నాను"

## ప్రపంచ ఆహార సంస్థకు ఇతోధిక ఆర్థిక సహాయం అవశ్యకత

### ప్రాంతీయ సభలో వివరణ

బెంగుళూరు, జూలై 29—ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థకు ఇతోధికంగా విరాళాలిచ్చి దానిని ఆర్థికంగా ఎదిష్ఠం చేయవలసిన ఆవశ్యకతను గురించి నేడు ఇక్కడ జరిగిన దూర ప్రాచ్య ప్రాంతీయ సమావేశంలో పెక్కుమంది ఉద్ఘాటించారు

ఈ సమావేశంలో రైతెక్టర్ - జనరల్ ప్రాంతీయ ప్రతినిధి మిస్టర్ కమ్మింగ్స్ ప్రసంగిస్తూ ఆసియా, దూర ప్రాచ్య ప్రాంతంలో ఈ సంస్థ కృషి విరుద్ధాహారడానికేమీ లేదని అన్నారు.

మిస్టర్ కమ్మింగ్స్ తన ప్రసంగంలో ఈ సంస్థ కార్యక్రమాన్ని వివరించి వివిధ ప్రాంతీయ ప్రభుత్వాలసహకారంతో కటకలో మిశ్రజాతివారిని పృథక్కరించడానికి ప్రమోగాలు జరుగుతున్నవని పేర్కొన్నారు ఈ సందర్భంలో ఇండో-పసిఫిక్ ఫిషరీస్ కౌన్సిల్ కృషిసిగురించికూడా ఆయన పేర్కొన్నారు

ప్రస్తుతం భారతదేశపుగ్రామాలలో జరుగుతున్న పనిగురించి ప్రస్తావించి, అపోహ్యత్తిని పాగించడానికి వీలుగా మన రైతులకు కొత్త పద్ధతులను నేర్పవలసి వున్నదని అన్నారు

మిస్టర్ ఎఫ్. టి. వాన్లోన్ ప్రసంగిస్తూ జాతీయంగా, ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా తగు చర్యలు తీసుకోవాలంటే ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రముఖుల సాంకేతిక గ్రంథాలు, వివిధ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం వివరాలు అందరికీ తెలపడం అవసరమని అన్నారు.

గడచిన మూడు సంవత్సరాలుగా అమలు జరుగుతున్న సాంకేతిక సహాయ కార్యక్రమాన్ని సంస్థ కార్యక్రమంతో జోడించి దానికి కృషి జరిగిందని చెప్పి, మిశ్రకలదండు ప్రమాదం నివారణకు, భూస్వామ్య సంస్కరణలు, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం విస్తృతికి ఈ సంస్థ తరపున జరుగుతున్న ప్రయత్నాలను వివరించారు.

ఇప్పట్లో సంస్థ కార్యక్రమాన్ని పూర్తిగా సాగించడానికి చాలినంత ధనం లేదని, దానిని పూర్తిగా అమలుజరపాలంటే 1953 లో ఇప్పటికంటె రెట్టింపు డబ్బును ఖర్చు పెట్టవలసి వుంటుందని అన్నారు సాంకేతిక సహాయ కార్యక్రమం క్రమ క్రమంగా సంకుచితమై పోతున్నదని, ఇది విస్తృతంగా అమలుజరగాలంటే బడ్జెట్‌లో అందుకు తగిన సౌకర్యాలు కల్పించబడవలసి వున్నదని కూడా అన్నారు.

మిస్టర్ వాన్లోన్ ప్రకటన అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది

ఇండియా ప్రతినిధి స్టార్ కరార్‌సింగ్ ప్రసంగిస్తూ, అర్థికంగా ఈ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలన్ని ఇబ్బందులను వివరించారు. ఆర్థిక సాంకేతిక సహాయాన్ని గురించికూడా ఆయన వివరించారు.

## హైదరాబాద్ హోం మంత్రి శ్రీ బిందూ ఢిల్లీ ప్రయాణం

### ప్రధాని నెహ్రూతో ముఖ్య విషయాలను చర్చించగలరట

సికింద్రాబాద్, జూలై 31—హైదరాబాద్ హోం మంత్రి శ్రీ డి. బి. బిందూ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు ఇటీవల కొందరు అసెంబ్లీ సభ్యులు మంత్రివర్గంపై కొన్ని ఆరోపణలతో పార్లమెంటరీ బోర్డు ప్రెసిడెంట్‌గా పండిట్ నెహ్రూకు పంపిన మెమొరాండం దృష్ట్యా ఈ ప్రయాణానికి చాలా రాజకీయ ప్రాముఖ్యం యివ్వబడుతున్నది

ఇటీవల ప్రభుత్వ విధానాలపట్ల ప్రజల దృష్టిలో కాంగ్రెసువల్ల గౌరవం తగ్గిపోతున్నదనీ, త్వరలో ప్రభుత్వం తన విధానాలను మార్చుకోననిపక్షంలో తాము రాజీనామా చేయడానికి అనుమతించాలని కోరుతూ, 25 మంది అసెంబ్లీ సభ్యులు పండిట్ నెహ్రూకు ఒక మెమొరాండం పంపిన సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే

ఈ సందర్భంలో దృఢ వైఖరి అవలంబించవ పక్షంలో కాంగ్రెసులో క్రమశిక్షణ కాపాడడం అసంభవమనీ, పార్టీలో అశాంతం చెందిన వ్యక్తులు మాట మాటికి బెదరకుండా ఆడుచూపో పెట్టడం అవసరమనీ అట్టివారిపై కఠినంగా క్రమశిక్షణ దర్శితమోలేని పక్షంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుండి ప్రయోజనం లేదనీ శ్రీ బిందూ పండిట్ నెహ్రూకు విపేదించగలరని భావించబడుతున్నది.

పార్లమెంటుకి బోర్డు సభ్యులలో ఒకరు స్వయంగా హైదరాబాదుకు వచ్చి ఈ విషయాలు పరిష్కరించాలనీ, ఆశాభంగం చెందిన వారు సవికుకు కట్టుబడి వుండేలా చూడాలనీ, లేనిచో కాంగ్రెసుకు అసెంబ్లీలో స్వల్ప మెజారిటీ మాత్రమే వున్నప్పటికీ కూడా లక్ష్యం చేయకుండా వారు రాజీనామా చేయడానికి అంగీకరించాలనీ కోరగలరని తెలుస్తున్నది

మొత్తం 175 స్థానాలు గల హైదరాబాదు అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి 15 మంది మెజారిటీ మాత్రం వుంది వీరి రాజీనామా వల్ల ప్రభుత్వం పోతే పోయి, త్వరలో ఎన్నికలు జరపడం ఏ కారణంచేతనైనా సంభవం కాని పక్షంలో ప్రెసిడెంటు పరిపాలనకు దారితీయ వచ్చునని కూడా భావింపబడుతున్నది

రాష్ట్రంలో కార్మికుల పరిస్థితి గురించి కూడా శ్రీ బిందూ ప్రధాని నెహ్రూతో చర్చించగలరనీ, ముఖ్యంగా ఇటీవల జాతీయ ట్రేడ్ యూనియన్‌కు సంబంధించిన కొన్ని సంఘాలు అనుసరించిన దౌర్జన్యపూరిత వైఖరిని గురించి చర్చించగలరనీ పూహించబడుతున్నది

శ్రీ బిందూ ఆగస్టు 5 వ తేదీకి హైదరాబాదుకు తిరిగి వస్తారు

పెహరాన్, జూలై 30—వర్షన్ పోలీసు సహకారికారి ఆస్టర్‌బూర్ హత్యకు కారకులైన నలుగురు బ్రిగేడియర్లతో సహా ఏడుగురు ముద్దాయిలకు మరణదండన విధించవలసిందని కోర్టు మార్షల్ విచారణ కర్త మేజర్ రిషీమీ తన దర్యాప్తును పూర్తి చేసిన తరువాత సమర్పించిన నివేదికలో సిఫారసు చేశారు.

ఇతర అంతర్జాతీయ సంస్థల బడ్జెట్‌లన్నీ పెరుగుతుండగా, బడ్జెట్ మాత్రం అలాగే ఎదుగు బొదుగు లేకుండా ఉందని అన్నారు.

ఇండోనేసియా ప్రతినిధి పాలార్ ప్రసంగిస్తూ, ఇండియా ప్రతినిధి కావన్నా గట్టిగా సమర్థించారు.

డాక్టర్ సంజాద్ వాన్ దేర్ ముల్ ప్రసంగిస్తూ, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఇంతవరకు సాగించిన కృషి ఎంతో గణనీయంగా వుందని దీనిని అందరూ మనస్ఫూర్తిగా బలపరచాలని అన్నారు

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఉత్తమ కృషివల్ల ఇండియాకు చాలా మేలు కలిగిందని అన్నారు ఒక సంస్థ కృషి నిజంగా ప్రశంసనీయమైనప్పుడు, దానిని విస్తృతం చెయ్యడానికి కావలసిన డబ్బును ఇవ్వడంకూడా న్యాయమని ఆయన అన్నారు

అంతకు పూర్వం, తమ దేశాలలో అధికాహారోత్పత్తికి జరుగుతున్న కృషినివివరిస్తూ థాయ్‌లాండ్, ఇండియా బ్రిటన్, అమెరికా దేశాల ప్రతినిధులు ప్రసంగించారు

### ఆశ్చర్య రంగా ప్రసంగం

నిన్నటి సమావేశంలో ఇండ